

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 17 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5


## మంత్రి చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** వ్యక్తిగత గార్డెన్ అభివృద్ధి విభాగంలో రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖల మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి మొదటి బహుమతిగా ట్రోఫీ అందుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగిన గార్డెన్ ఫెస్టివల్-2023 కార్యక్రమంలో ఆమె ఈ ట్రోఫీ అందుకున్నారు. జిల్లా కలెక్టర్ నివాసంలో పర్యావరణహితంగా, సేంద్రీయ పద్ధతిలో సుందరీకరణతో గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్, కిచెన్ గార్డెనింగ్, వివిధ రకాల పూల మొక్కల పెంపకం నిర్వహించడం పట్ల వారు పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, పాల్గొన్నారు.

# పరిహారం ఎప్పుడు..?



- జిల్లాలో వడగండ్ల వానకు 5300 ఎకరాల పంట నష్టం
- ఇప్పటికే అంచనాలను రూపొందించిన అధికారులు
- తిరుమలగిరి, తుంగతుర్తి రూ. 5,30 కోట్లు సర్కార్‌కు వ్యవసాయశాఖ ప్రతిపాధనలు
- క్షేత్ర స్థాయిలో పరిశీలించలేదనే ఆరోపణలు
-సాయం కోసం అన్నదాతలు ఎదురుచూపు




## - కౌలు రైతుల పరిస్థితి అరణ్యరోధన

**సూర్యాపేట ఏప్రిల్ 16 మనం ప్రతినిధిః** ఇటివల కురిసిన వడగండ్లవానలో పంట నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ. 10వేలను నష్ట పరిహారంగా చెల్లిస్తామని...... స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రకటించిన విషయం తెలిసిందే...... మార్చి మాసంలో జిల్లాలో వడగండ్లవానతో ఎక్కువ మోతాదులో కురిసింది..... తుంగతుర్తి, తిరుమలగిరి మండలాల్లో అధిక శాతం వడగండ్ల వాన పడటంతో వెంటనే ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జిల్లాలోని వ్యవసాయ అధికారులు....... ఈ రెండు మండలాల్లో పర్యటించి..... వ రి, మామిడి, మొక్కజొన్న, నిమ్మతోట, టామాట, మిర్చి తదితర పంటలతో కలిపి... మొత్తం 5300 ఎకరాల పంట నష్టం ఈ రెండు మండలాల్లో జరిగిందని, జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు తెల్చారు....... ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10వేల చొప్పున మొత్తం సూమారు..... రూ.5,30 కోట్లలను పంట నష్ట పరిహారం చెల్లించేవిధంగా రాష్ట్ర సర్కార్‌కు.... జిల్లా వ్యవసాయ అధికారులు నివేధికను పంపించారు...... అయితే నివేధికను పంపి నెలరోజులు కావోస్తున్న ....... నేటికి పంట నష్టాన్ని ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పంట నష్ట పోయిన 3960 మంది అన్నదాతలు లబోదిబో అంటున్నారు. .....ఇప్పటికే వడగండ్ల వానతో ఎకరానికి 30 నుండి 40 బస్తాలు పండవల్సిన వరి..... కనీసం 10 బస్తాలు కూడా పండలేదని, దింతో తెచ్చిన పెట్టుబడి కూడా ఎల్లలేని పరిస్థితి ఏర్పడిందని, అన్నదాతలు వాపోతున్నారు. కనీసం ప్రభుత్వం ప్రకటించిన పంట నష్ట పరిహారాన్ని సకాలంలో చెల్లించి ఒటే కొంతమేర ఉపసమనం ఉంటుందని, రైతు సోదరులు చెబుతున్నారు. ఈ రబి కాలంలో వేసిన పంట ఇలా నేల రాలడంతో అన్నదాతలు ముఖ్యంగా తుంగతుర్తి, తిరుమలగిరి మండలాల్లో సాగు చేస్తున్న 5లో...

# స్వచ్ఛ యాదాద్రిగా తీర్చిదిద్దుతా

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట పురపాలక సంఘం పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నివారణలో భాగంగా పట్టణంలో ఇంటింటికి చెత్త సేకరణ, నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం కొనుగోలు చేసినటువంటి రెండు స్వచ్ఛ ఆటోలు,రెండు వాటర్ ట్యాంకర్లను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రి పునర్నిర్మానంతో యాదాద్రిని దివ్య క్షేత్రంగా నిర్మాణం చేపట్టారని, యాదాద్రి ప్రారంభం తర్వాత నిత్యం వేల సంఖ్యలో భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వస్తున్నారని కొండ కింద యాదగిరిగుట్టను స్వచ్ఛ యాదగిరిగుట్టగా తయారు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. యాదాద్రి మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి హాక సంస్థ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది.రెండు అటోలకు 15లక్షల రూపాయలు,రెండు వాటర్ ట్యాంకర్స్ 5 లక్షల రూపయల వ్యేయం అయ్యిందని ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ 5లో...

# నేడు సాగర్ డ్యాంను సందర్శించనున్న కెఆర్ఎంబి బృందం

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** కృష్ణానదిపై సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన కోసం రెండురోజుల పర్యటనలో భాగంగా కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) ఇంజనీర్ల బృందం సోమవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిశీలించనుంది గతేడాది అక్టోబరు, నవంబరులో రెండు పర్యాయాలు సందర్శించిన బృందం మరోసారి పరిశీలనకు రానుంది . పరిశీలనలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని కుడి కాలువ జవహర్ కెనాల్,ఎడమ కాలువ లాల్ బహదూర్ కెనాల్ ల పనితీరు, నీటి విడుదల, టెలిమెట్రీ పరిశీలన, నీటి కొలమానాలకు సంబంధించిన పరికరాల పనితీరు వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ బృందం ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి ఎన్ని క్యూసెక్కుల నీటిని సాగు, తాగు, జల విద్యుత్ కు వాడుతున్నారుఅనే అంశాలను అధ్యయనం చేయనుంది బృందం ప్రధానంగా సాగర్ ప్రధాన డ్యాం, క్రస్ట్ గేట్లు, గ్యాలరీలు, స్పిల్వే, కుడి, ఎడమ కాల్వలను పరిశీలిస్తారు. ఈ బృందానికి చైర్మన్ శివ నందన కుమార్ నాయకత్వం వహించనున్నారు వీరితోపాటు కెఆర్ఎంబి మెంబెర్ అశోక్ కుమర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివశంకర్ పాల్గొంటారు.

# రజక అన్నదాన సత్రం నిర్మాణానికి సహకరించాలి



**హుజూర్‌నగర్,ఏప్రిల్16,మనంన్యూస్‌:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్మిస్తున్న రజక అన్నదాన సత్రం నిర్మాణంకు సహకరించాలని సత్రం నిర్మాణ కమిటీ అధ్యక్షులు గూడెపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన మట్టపల్లి రజక అన్నదానం కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... మే 4న జరగనున్న మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి వార్షిక కల్యాణబ్రహ్మోత్సవాల సందర్భంగా రజక అన్నదాన సత్రం వద్ద కల్యాణానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని కార్యక్రమంలో రజక కుల భాందవులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు దాసరాజు నారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుమలగిరి రాధాకృష్ణ, కోశాధికారి దుగ్గి గురువర్మ, ఉపాధ్యక్షులు పెద్దారపు భవానిశంకర్, రేపాకుల కోటయ్య, కేతవరపు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు చిక్కుళ్ళ లింగయ్య, గోవిందు, దుగ్గి సైదులు, కళమ్మ, పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో భాజపా జెండా ఎగర వేయాలి

## శివర్ల రమేష్ యాదవ్ పిలుపు



**చింతపల్లి ఏప్రియల్ 16(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని అన్నీ గ్రామాల్లో భాజపా జెండ ఎగర వేయడమే లక్ష్యంగా పని చేయాలని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. చింతపల్లి మండలంలోని వింజమూర్ గ్రామబూత్ సశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా 24, 25, 26, 27 బూతుల్లలోపని విభజనలో భాగంగా 31 మందితో సోమవారం సంపూర్ణ కమిటీ వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి తగిన చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సంక్షేమాన్ని విస్మరించి సీఎం కేసీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాలయాపన చేస్తూ..ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నా ఎలాంటి నోటిఫికేషన్లు జారీ చేయకుండా పత్రిక ప్రకటనలు చేస్తూ..ఎంతో మంది యువకుల జీవితాలతో చెలగాటు మాడుకోవడం సరికాదన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం దేశ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలవడంజరిగిందని ఆయన అభిప్రాయ పడ్డారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జి గొడుగు శ్రీనివాస్, కట్ట సైదులు, యచారాపు వెంకటయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. వింజమూరు బూతు అధ్యక్షులుగా నేతళ్ల మల్లేష్ యాదవ్, నిమ్మ నరసింహ, కడారి రవీందర్, గుండ్లపల్లి వీరేందర్‌లను బూత్ అధ్యక్షులుగా నియమించారు.ఈ కార్యక్రమంలో యాచారం గౌడ్ సంపత్ యాదవ్, కడారి మల్లేష్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, పిల్లి కృష్ణ, నిమ్మ శివ, జగదీశ్వర్ పాల్గొన్నారు.

# మధనాపురం సర్పంచి అఖిలకు అవార్డు బహుకరణ



**చింతపల్లి ఏప్రియల్ 16(మనం న్యూస్):** చింతపల్లి మండలం మధనాపురం గ్రామ సర్పంచి ఉడుత అఖిలకు బెస్ట్ పల్లె ప్రకృతి వనంకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ....గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి మౌళిక వసతి సౌకర్యాల కల్పన కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా మధనాపురం పల్లె ప్రకృతి వనంలో సుమారు 500పైగా మొక్కలు నాటి సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నావన్నారు. పంచాయతీ కార్యదర్శి కవితకు అవార్డు అందజేశారు. ప్రజలందరూ గ్రామాభివృద్ధి సహకరించడం వల్ల అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామాభి వృద్ధికి నిధులు మంజూరు చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేసిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రిసార్ట్‌ను సందర్శించిన స్నేహితులు



**చింతపల్లి ఏప్రియల్ 16(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2002 10వ తరగతి విద్యార్థులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని ఆగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నేచర్ సిరి (రిసార్ట్)ను సోమవారం సందర్శించారు. ఈ మేరకు త్వరలో నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం కోసం రిసార్ట్‌కు వెళ్లడం జరిగింది. వెళ్లిన వారిలో ప్రముఖ పాత్రికేయులు వైద్యుల ప్రవీణ్‌కుమార్‌శర్మ, కొమిరిశెట్టి సుధీర్ కుమార్, మహ్మద్ అజహర్అలీబేగ్, అల్వాల జైపాల్, ముద్దం రాములు ఉన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**తిరుమలగిరి ఏప్రిల్ 16 మనం న్యూస్‌:** పట్టణంలోని మాలి పురం 6 వార్డులో ఆదివారం సిసి రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ కుదురుపాక శ్రీలతరాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనిగాల రాములు,బిఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, వీరన్న, వెంకన్న, సత్తయ్య, సైదులు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల నిర్మాణంలో సీపీఐ ది కీలకపాత్ర



**హుజూర్‌నగర్, ఏప్రిల్16, మనం న్యూస్‌:** ప్రజా ఉద్యమాల నిర్మాణంలో సీపీఐ ది కీలకపాత్ర అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ ప్రజాచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఫణిగిరి మోడల్ కాలనీ వద్ద అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి అర్హులైన ప్రజలకు పంచాలన్నారు. పట్టణంలోనికి భారీ వాహనాలు రాకుండా రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రోడ్డు వెంట ఇండ్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించాలని కోరారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో అన్ని వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్, సుందరి పద్మ, ఉమ, వాసుదేవరావు, మామిడి వెంకయ్య, సత్యవతి, కృష్ణ, రమేష్, మోహన్‌రావు, వెంకన్నలు పాల్గొన్నారు.

# శ్రీకరి ట్రేడర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 16, మనం న్యూస్‌:** పట్టణంలోని సాయిబాబా థియేటర్ రోడ్డులో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి రామిరెడ్డి, ఇట్టిమల్ల మధులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకరి ట్రేడర్స్ షాపును ఆదివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... నూతనంగా ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి కావాల్సిన గృహ ఉపకరణాలు, శానిటరీ, టైల్స్ కొరకు సదూర ప్రాంతాలకు వెళ్ళకుండా హుజూర్‌నగర్‌లోనే శ్రీకరి ట్రేడర్స్ ద్వారా అమ్మకాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు విక్రయించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**హుజూర్‌నగర్,ఏప్రిల్16,మనంన్యూస్‌:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో ముస్లీం సోదరులకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లీం సోదరులందరికి సీపీఎం పార్టీ తరుపున ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. శాంతియుతంగా రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, యోన, మురళి, బాజిఉల్లా, రఫీ, షఫీ, అజీజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**గరిడేపల్లి,ఏప్రిల్16,మనంన్యూస్‌:** మోడల్ స్కూల్లో ప్రవేశాల కొరకు గడ్డిపల్లి మోడల్ స్కూల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 6వ తరగతి, మధ్యాహ్నం 2–4గంటల వరకు 7 నుండి 10వ తరగతుల పరీక్ష నిర్వహించారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం 63మంది హాజరవాల్సి ఉండగా 31మంది హాజరయ్యారు. 7వ తరగతి నుండి 10వ తరగతి పరీక్ష కొరకు 47మంది హాజరవ్వాల్సి ఉండగా 25మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ ఐతరాజు సుధాకర్ తెలిపారు. మే 24న ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తారని తెలిపారు.

## కబేళానందు పరీక్ష చేసిన మాంసాన్నే విక్రయించాలి: కమీషనర్

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 16 మనం న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయదారులు కబేళా నందు పశువైద్యాధికారి పరీక్ష చేసి, స్టాంపు గుర్తు ఉన్న మాంసాన్ని మాత్రమే విక్రయించాలని, ప్రజలు స్టాంపు గుర్తు ఉన్న మాంసాన్ని కొనుగోలు చేయాలని కమీషనర్ రామాంజుల రెడ్డి అన్నారు.



ఆదివారం కమీషనర్ ఆదేశానుసారం వె టర్నటి డాక్టర్ జానయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్ధన్‌లు ఆధ్వర్యంలో పలు గొర్రెలు, మేకలు అనారోగ్యంతో ఉండటంతో వాటికి విక్రయించేందుకు అనుమతిని ఇవ్వలేదు. పశువైద్యుడు పరీక్ష, స్టాంపులేకుండా మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## సజావుగా సాగిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

**తిరుమల గిరి ఏప్రిల్ 16 మనం న్యూస్:** మున్సిపల్ పరిధిలోని అనంతారం వార్డులో వె ూ డ ల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. 203 మంది విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోగా 162 మంది విద్యార్థులు పరీక్షకు హజరైయ్యారని పేర్కొన్నారు.



## అగ్ని మాపక వారోత్సవాలు

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 16 మనం న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని జి షాపింగ్‌మాల్, గండూరి షాపింగ్‌మాల్, నెమ్మికల్ సంతోషిమాత ఫిల్లింగ్ స్టేషన్‌లలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి సిహెచ్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వివిధ రకాలుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 101కు ఫోన్ చేయాలని, ఫైర్ ఇవాక్యుయేషన్ డ్రిల్స్‌ను ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలని, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినపుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శ్రీనివాస్, ఆయా షాపింగ్‌మాళ్ల సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది శంకర్, శ్రీనివాసరావు, ప్రభాకర్, ప్రవీణ్, సత్యనారాయణ, శ్రీధర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇఫ్తార్ విందు

**పెన్‌పహాడ్, ఏప్రిల్16 (మనం న్యూస్):** రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించు కొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు ఆదివారం మండల కేంద్రంలోని బిలాల్ మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షెక్ రఫీ, సైదులు, నజీర్, లతీప్, గులాం, హుస్సేన్, అలీసాబ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## దేవాలయానికి బంగారు గొలుసు బహుకరణ

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్16(మనం న్యూస్):** అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయానికి జాజిరెడడ్డిగూడెంనకు చెందిన గుడిపల్లి మల్లారెడ్డి-యశోధమ్మల జ్ఞాపకార్ధం వారి కుమారులు రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కుశలవరెడ్డి, గిరేందర్‌రెడ్డి, అమృతారెడ్డి కుమార్తెలు సునంద, వినతిలు రూ. 2లక్షలు విలువ చేసే 32 గ్రాముల బంగారు కటాభరణం గొలుసును దేవాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యంగార్ పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ యాదవ్ ట్రస్ట్‌కు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది: ఎంపీ బడుగుల

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 16 మనం న్యూస్:** శ్రీ కృష్ణ యాదవ్ ట్రస్ట్‌కు తనవంతు సహాయసహాకారాలు ఎల్లప్పుడు ఉంటాయని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడలో డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యా, వైద్యం, సేవా రంగాలలో అవకాశాలు రాని వారికి ఆయా వర్గాల ఉన్నతులు తమవంతుగా సహాకారం అందించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి, స్వచ్ఛంద సంస్థలు కూడా తోడ్పాటును అందించాలన్నారు. అనంతరం డిసిఎంఎస్ ఛైర్మన్ వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ..... తమ తోటివారికి ఆపద సమయంలో అండగా నిలిచిన ఆ సందర్భం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ట్రస్ట్ సభ్యులు రేఖ సత్యం యాదవ్, సైదులు, నరసయ్య, వెంకటేశ్వర్లు, వెంకయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీజేపి హటావో దేశ్‌కో బచావో

**తిరుమలగిరి, ఏప్రిల్16(మనం న్యూస్):** సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ఆదివారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో కామ్రేడ్ పోరెల్ల దాసు ఇంటి నుండి ప్రారంభించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ పార్టీ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలదండలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగానికి దేశ సమైక్యత సమగ్రతలకు లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలకు ప్రభుత్వ రంగ సంస్థ విధ్వంసానికి బీజేపీ ప్రభుత్వం పాల్పడుతున్నందున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజా చైతన్య యాత్ర సాగిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఎల్లెంల యాదగిరి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మురుగుండ్ల లక్ష్మయ్య, పూలే అధ్యయన వేధిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, ఇక్బాల్, రాజారాం, పున్నయ్య, లింగయ్య, రాంమ్మూర్తి, యాదగిరి, షాహిదా, అశోక్, సైదులు, మల్లయ్య, పాల్గొన్నారు.



## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్16(మనం న్యూస్):** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఉమామహేశ్వర రైతు ఉత్పత్తులు మరియు మార్కెటింగ్ సేవలు జాజిరెడ్డిగూడెం గౌరవ అధ్యక్షుడు మాదగాని వెంకన్న ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈసంఘం అధ్యక్షుడు బోయపల్లి వీరసోములు, ఉపాధ్యక్షుడు నోముల నరేష్, కార్యదర్శి రింగు నాగేష్, గుడిపెల్లి సోమిరెడ్డి, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, వార్డు సభ్యులు లింగయ్య, సత్యనారాయణ, రాజు, యాగానందం, మధుకర్, లింగమల్లు, సొసైటి సభ్యులు వడకాల బయ్యన్న, శిగ పిచ్చయ్య, దాసరి రవీందర్, బొద్రబోయిన సైదులు, పోలెబోయిన యాదయ్య, నర్సింగ లింగయ్య, పగిడిమర్రి రవి, బింగి ఉప్పలయ్య, గౌని వెంకన్న, మాదగాని సుదర్శన్, దడిగల సమ్మయ్య, మేడబోయిన వీరయ్య, కొండకింది వెంకట్‌రెడ్డి, సంగెం సోమయ్య, దడిగిల లింగయ్య, వెంకన్న, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రైమ్-9 న్యూస్ పంచాంగం డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్16(మనం న్యూస్):** హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో ప్రైమ్‌నైన్ న్యూస్ టీవీ చానల్ శోభక్రత్ నామ సంవత్సర పంచాంగం డైరీని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ప్రైమ్‌నైన్ టీవీ న్యూస్ రిపోర్టర్ బోడ లింగయ్య, తుంగతుర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ జిల్లా శంకర్, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ

**గుండాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని వెల్మజాల గ్రామంలో ముస్లిం సోదరులకు ఆదివారం రోజున నూతన దుస్తువులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీ బాలకృష్ణ ఎంపీటీసీ సంఘీ అలివేలు ఉపసర్పంచ్ సింగారం పాండు బాల కొమురయ్య సంఘ వేణుగోపాల్ నిమ్మల మాధవరెడ్డి దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# రాఘవపురం గ్రామం నుండి 250 మంది బిజెపి

## – కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరిక
## – పాత కొత్త కార్యకర్తలే బీఆర్ఎస్ కు బలం బలగం
## – డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశంలోని మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని కేంద్రంలోని బిజెపి తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలను కాపీ కొడుతుందని దేశంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తెలంగాణకు మాత్రమే దక్కుతుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో బీఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులైన రాఘవపురం గ్రామం నాయకులు 250 మంది బిజెపి, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిజెపి కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఇంతవరకు ఎవరిపైన ఎలాంటి ఒత్తిడి లేదని అన్నారు. పాత కొత్త నాయకులు కార్యకర్తలు కలుపుకొని టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.బిజెపి యువ మోర్చా మండల మాజీ అధ్యక్షుడు ఎరుకల యతీశ్వర్ గౌడ్ నాయకత్వంలో 250 మంది బీఆర్ఎస్ లో చేరారని తెలిపారు. బిజెపి నుండి బీఆర్ఎస్ లో చేరిన నాయకులు బిజెపి మండల యువ మోర్చా మాజీ అధ్యక్షులు ఎరుకల యతీశ్వర్ గౌడ్,బిజెపి గ్రామ కార్యదర్శి గుండు అరుణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల బుచ్చిరెడ్డి,ఎరుకల అంజయ్య,మారుపాక మత్స్యగిరి,ఎండి మౌలానా ఎండి రహీం, బిజెపి మహిళా విభాగం అధ్యక్షులు గుండు సునీత, బిజెపి మహిళా విభాగం నాయకురాలు మారుపాక మానస, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,టిఆర్ఎస్ మండల కన్వీనర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బి ఉప్పలయ్య యాదవ్, రైతుబంధు జిల్లా సభ్యులు కోరే బిక్షపతి, బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ వెంకటేష్ గౌడ్,జిల్లా నాయకులు రమేష్ గౌడ్ బీఆర్ఎస్వి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు శాంతన్ రాజు మహిళా అధ్యక్షురాలు ఎస్ అరుణ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, బండ పురుషోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ ఎరుకల స్వామి గౌడ్‌పాల్గొన్నారు.

# గొల్ల కురుమ కుటుంబాలకు న్యాయం చేయాలి

## – జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌కు ఎ.కె. ఫౌండేషన్ చైర్మన్ వినతి



**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** ఈ రోజు నల్లగొండ పట్టణంలోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ ఎ. యాదగిరి గారిని, ఆసిటెంట్ డైరెక్టర్ డాక్టర్ విశ్వేశ్వర్ రావు, డాక్టర్ శ్రీనివాస్ రావు మరియు డాక్టర్ రాజకొండ రెడ్డి గారిని కలిసి నాగార్జున సాగర్ నియెజకవర్గం లో ఇటీవల రెండో విడత గొర్రెల పంపిణీ కి సంబంధించిన జాబితాను స్థానిక మండల అధికారులు ప్రచురించడం జరిగింది, అందులో ప్రతి గ్రామంలో కొంతమంది లబ్ధిదారుల పేర్లు మిస్సయ్యి చాలా మంది గొల్ల కురుమ కుటుంబాలు నిరుత్సాహం తో ఆందోళనలకి గురవుతున్నారు అని మిస్సయ్యిన ప్రతి లబ్ధిదారుని పేరు లీస్ట్ లో వచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా, ప్రతి ఒక్కరికీ రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అందాలని విన్నతి పత్రం అందజేసిన ₹బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు, ఎ.కె. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ గారు₹, అట్టి విషయం పై జాయింట్ డైరెక్టర్ యాదగిరి గారు స్పందింస్తూ సంఘంలో రిజిస్ట్రేషన్ చేసుకొని లాటరీ నంబర్ కేటాయించిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మేము స్థానిక పశు వైద్యాధికారుల దగ్గర నుండి మిస్సయ్యిన్న లబ్ధిదారుల వివరాలు సేకరించి అన్ని వివరాలు కలెక్టర్ గారికి సమర్పించి ఆమోదం తీసుకుంటాం, సంఘం లో రిజిస్టర్ అయిన ప్రతి లబ్ధిదారుని కి న్యాయం జరుగుతుందని అందులో ఎవ్వరూ కూడ ఆందోళన చెందవాల్సిన అవసరం లేదు అని హామీ ఇవ్వడం జరిగింది.

# అభిమాని జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి,ఆశీర్వదించిన మంత్రి హరీష్ రావు

**నకిరేకల్, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** నకిరేకల్ మండలం మర్రుర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు సుడిగే సాయి కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ నకిరేకంటి నరేందర్,సతీష్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా శ్వాసను పట్టుకో.. ఆరోగ్యాన్ని పెంచుకో



**చిట్యాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ప్రారంభమైన హ్యాపీనెస్, సుదర్శన క్రియ, యోగ, మెడిటేషన్ కార్యక్రమాలు. ఆదివారం పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజీ చే సుదర్శన్ క్రియ యోగ మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీనివాస్ రావు గురూజీ మాట్లాడుతూ జీవితం ఆనందదాయకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు సుదర్శన క్రియ ప్రతినిత్యం చేయాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు, ధ్యానం మరియు ఉఛ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి ఆనందం, ఆరోగ్యం కావాలంటే తప్పనిసరిగా సుదర్శన్ క్రియ చేయాలని దీని ద్వారా మన మనసు మన ఆధీనంలో ఉంటూ మన శ్వాస ద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోగలమని తెలియజేశారు. శ్వాసను పట్టుకో ఆరోగ్యాన్ని పెంచుకో జీవితం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. సుదర్శన క్రియ ద్వారా శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి పొందుతారని, వ్యక్తిగత సంబంధాలను పెంపొందించుకుంటారని, రక్త పోటు, మధు మోహం, ఉబ్బసం మొదలగు రోగాలను అరికట్టవచ్చని, గుండె జబ్బులు, పక్షపాతం, మైగ్రేన్, సైనసైటిస్, చర్మవ్యాధులు గ్యాస్టిక్ సమస్యలు మరియు ఎన్నో ఒత్తిడి వల్ల వచ్చే వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ ప్రపంచవ్యాప్తంగా 186 దేశాల లోని అన్ని వర్గాలవారు 45 మిలియన్ ప్రజలకు దీని ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందారన్నారు. కాబట్టి పెద్దకాపర్తి గ్రామంలో ప్రతి ఒక్కరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా హ్యాపీనెస్ కోర్స్ చేసి ఆనందాన్ని ఆరోగ్యాన్ని పొందగలరనితెలిపారు. ఈ హ్యాపీనేస్ కోర్సు ద్వారా మీ జీవితంలో కొత్త మార్పు మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ కిషోర్, పొట్లపల్లి నరసింహ, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, మైల సత్తయ్య, నారాయణ రమేష్, జీ.నాగచారి, సత్తిరెడ్డి, చంద్రయ్య, యాదయ్య, ఆనగంటి లింగస్వామి, మోర ధనుంజయ్, గుండెబోయిన నరసింహ, మర్రి హరీష్ రెడ్డి, కాటం సందీప్ యాదవ్, సిద్ధ గాని అశోక్, వెంకన్న, ఉయ్యాల లింగస్వామి, రాచమల్ల శ్రీనివాస్, మాధగొని లింగస్వామి, బెలిజ పరమేష్, పాకాల సత్యనారాయణ, సిలువేరు వెంకటేష్, నూతి విశ్వతేజ, ఈరటి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**భువనగిరి, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్ కె హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 95వ ఉచిత మెగా వైద్య శిబిరం మండల పరిధిలోని ఎర్రంబెల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు శ్రీ ఆర్ కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ గ్రామ ప్రజలకు దీర్ఘకాల వ్యాధులుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వాటి లక్షణాలను గురించి వివరించారు. అదేవిధంగా డాక్టర్ అశ్లేష దంత వైద్యనిపుణులు గ్రామ ప్రజలకు దంతాలను సంరక్షించుకోవాల్సిన అవసరం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు బి జె పి అగ్ర నేత గుడూరు నారాయణ రెడ్డి, సర్పంచ్ యశోద, ఉపసర్పంచ్ నరేష్, ఎంపీటీసీ రసాల మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్, మాజీ సర్పంచ్ గొర్ల రాములు,సాయి రెడ్డి పల్లవి నరేందర్ రెడ్డి ,మరియు అన్విత రెడ్డి , న్యాయవాది సిద్ధిరాములు ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం నందు 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



**త్రిపురారం, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు.ఆదివారం త్రిపురారం మండల పరిధిలోని మాటూరు లో సంఘ బంధం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని 17% ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ముందుగానే ఆధార్ కార్డు పొలం పాస్ పుస్తకం తీసుకువచ్చి ఓటిపి తీసుకున్న తర్వాతే దాన్యం కాంట వేయడం జరుగుతుందని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పిటిసి భారతి స్థానిక సర్పంచ్ లలిత పాండు నాయక్, మడుపు వెంకటేశ్వర్లు, సంఘ బంధం అధ్యక్షురాలు ధనావత్ శ్రీదేవి, ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచ్ బాలు, నరసింహ గౌడ్, మక్త నాయక్, బిక్షు, చంద్రు, వెంకట్ ,రామ్ ఉప సర్పంచ్ శంకర్, బిక్షం, ఏపీఎం అశోక్ కుమార్,డీటీ సైదులు,ఆర్ఐ సైదులు సీఆర్పీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బలగం సినిమా ప్రదర్శన



**చండూరు, ఏప్రిల్ 16(మనం న్యూస్) :** మున్సిపల్ కేంద్రంలో గత మూడు రోజులుగా ప్రతి వార్డు లో బలగం సినిమా ప్రదర్శిస్తున్నారు. సినిమాలో కుటుంబ బాంధవ్యాలు తోబుట్టువుల మధ్య ఆప్యాయత అనురాగాలు ఉన్న నేపథ్యంలో అందరూ వీక్షిస్తూ సంతోషంగా తమ తమ కుటుంబాలను బంధువులను తలుచుకుంటూ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటున్నారు. అంబేద్కర్ నగర్ (యస్ సి కాలనీలో) అన్నెపర్తి శేఖర్, అన్నెపర్తి యాదగిరి ల సహకారంతో ప్రదర్శించారు. కాలనీ వాసులందరూ మంచి సినిమా చూపించినందుకు వారిని ప్రశంసించారు.

# యాదగిరీశుడి సన్నిధిలో వైభవంగా ఏకాదశి పూజలు

## స్వామివారి కి లక్ష పుష్పార్చనలు- జనసంద్రంగా యాదగిరి క్షేత్రం



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం తొలి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన పూజలు శాస్త్రక్తంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతంతో గర్భాలయంలోని స్వయంభులను మేల్కొల్పిన ఆచార్యులు నిజాభిషేకం నిత్య అర్చనలు నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. స్వామి అమ్మవారిని సహస్రనామ పట్టణాలతో వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. ప్రతి ఏకాదశి పర్వదినం రోజున స్వామి వారిని లక్ష పుష్పార్చనలతో అర్పించడం ఆలయ సంప్రదాయం. సుమారు రెండు గంటల పాటు అర్చక బృందం వేద పండితులు లక్ష పుష్పార్చన వేడుకలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి ఆలయ ప్రాకారమండపంలో సుదర్శన నరసింహ హోమం నిత్య తిరు కళ్యాణ పర్వాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. నిత్య కళ్యాణం, సువర్ణ పుష్పార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం మొక్కుజోడు సేవను ఆలయ తిరువీధులలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

**స్వామి సన్నిధిలో భక్తుల సందడి..**

ఆదివారం ఏకాదశి సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో యాదగిరిగుట్ట క్షేత్రము కు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఏకాదశి పవిత్రమైన తిధి కావడంతో భక్తులతో పాటు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం తిరువీధులు ఉభయ దర్శన క్యూలైన్లలో భక్తుల కోలాహలం నెలకొంది. ధర్మదర్శనానికి రెండు నుండి మూడు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి గంట నుండి రెండు గంటల స్వామివారి దర్శన భాగ్యం కలిగిందని భక్తులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో వి విఐపి దర్శనం వెళ్లేందుకు ఆసక్తి చూపారు. దర్శనానంతరం స్వామివారి ప్రసాద విక్రయశాలలోని క్యూలైన్లలో బారులు తీరారు. అధిక సంఖ్యలో వాహనదారులు రావడంతో కొండ కింద వాహనాలతో రద్దీగా అనిపించింది...

**స్వామివారి నిత్య రాబడి 69,69,250.............**

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 69,69,250 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను అలవర్చుకోవాలి

## – 25 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం

## – వన్ టౌన్ ఎస్ఐ శ్రీను నాయక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** మిర్యాలగూడ పట్టణానికి చెందిన తాజ్ బాబా సైకిల్ స్టోర్స్ యజమాని బాబాని వన్ టౌన్ ఎస్సై శ్రీను నాయక్ కొనియాడారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. ఆదివారం స్థానిక సాగర్ రోడ్డులోని బాబా సైకిల్ స్టోర్స్ వద్ద 25 ముస్లిం కుటుంబాలకు షాపు యజమాని బాబా రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడారు. బాబా ఓ వైపు తన వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తూనే మరోవైపు ఆయన సమయాన్ని సద్వినియోగం చేసుకొని సహృద్భావంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారని చెప్పారు. తాజాగా, 25 మంది ముస్లిం మహిళలకు రూ.600 విలువైన రంజాన్ కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమని అభివర్ణించారు. ముస్లిం సోదరసోదరీమణులంతా రంజాన్ ఉపవాసదీక్షలను భక్తి,శ్రద్ధలతో చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. నిరుపేద ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసంలో శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఎస్సై శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది హమీద్ షేక్, నల్లగొండ జిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషియన్స్ అసోసియేషన్ ఆర్ఎంపీ జిల్లా అధ్యక్షుడు మల్సూర్, న్యాయవాది జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులు

## బాధిత రైతులతో కలిసి బిజెపి తరపున పోరాడుతా...

## – బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి



**భువనగిరి ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రాయగిరి, తుక్కా పురం, గౌస్ నగర్, ఏర్రంబెల్లీ, ప్రొద్దుటూరు గ్రామాలకు సంబందించిన బాధిత రైతులను బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి ఆయా గ్రామాలలో ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని, చిన్న సన్నకారు రైతుల భూములు కోల్పోవడంతో వాళ్ళ ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డునా స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి బాధిత రైతులను పట్టించుకోవడం లేదని, ట్రి బుల్ ఆర్ అలైన్ మెంట్ మార్పించకుండా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి రియల్ ఎస్టేట్ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తుండని వ్యాపార భూములను కాపాడుకోవడానికి అలైన్ మెంట్ మార్చకుండా అధికార బలాన్ని ఉపయోగిస్తూ భూమి మీద ఆధార పడి బ్రతికే రైతులతో చెలగాటం ఆడుతున్నాడని అన్నారు. ట్రీబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చి వారికి న్యాయం జరిగే వరకూ బాధిత రైతులతో కలిసి బిజెపి పార్టీ తరపున పోరాడుతానని నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు అవిషెట్టి పాండు, అనిల్, గడ్డమీది మల్లేష్, కర్ణకర్, రామకృష్ణ రెడ్డి, హన్మంతు రెడ్డి, అయిలయ్య, బిక్షపతి, నోముల మహేందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, సంజీవ రెడ్డి, మల్లా రెడ్డి, నరేష్, బల్లురి వరప్రసాద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, నర్సింహ, ముత్యం రెడ్డి, రాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పరిహారం ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

రైతులు తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. ఇదంతా బాగానే ఉన్న వడగండ్లవానతో పంట నష్టపోయిన రైతులను గుర్తించడం క్షేత్రయిలో గుర్తించడంల జరగలేదని, కొన్ని చోట్ల అధికారులు సరిగా పరిశీలించలేదని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కౌలుకు తీసుకుని పంటను సాగు చేస్తున్న కౌలు రైతుల బాధ వర్ణణతీతం.... వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోవడం ఒక ఎత్తైతే కౌలుకు ఇచ్చిన భూయజమాని మాత్రం యదవిధిగా కౌలు ఒప్పందం ప్రకారం పంట సోమ్మును ఇవ్వాల్సిందేనని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో చేసేదేమిలేక మిత్తిలకు అప్పులు తీసుకువచ్చి చెల్లించాల్సిన పరిస్థితి కౌలు రైతులకు ఎదురవుతుండటంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పంట నష్ట పరిహారం కూడా సంబంధిత భూ యజమానికి సర్కార్ చెల్లిస్తుండటంతో కౌలు దారులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎలాంటి సహాకారం అందే అవకాశం లేకపోవడంతో కౌలు దారులు చితికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడతుంది.... ఇటివల ప్రభుత్వం కౌలు రైతులకు కూడా పంట నష్ట పరిహారాన్ని ఇచ్చే విధంగా చూస్తామని హామి ఇచ్చింది, అయితే సర్కార్ ఆ హామీని నిలబెట్టుకుంటుందలేదానేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.....

**పది ఎకరాల్లో వరి వేసి తీవ్రంగా నష్టపోయా: రైతు ఎస్కే సైదులు**



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన ఎస్కే సైదులు తనకున్న పది ఎకరాల్లో వరి పంటను వేశాడు.... దీంతో ఎకరానికి 40 బస్తాలు వరిపండాల్సి ఉండగా, ఇటివల కురిసిన వడగండ్ల వానతో పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, మనం ప్రతినిధితో వాపోయాడు...... దీంతో ఎకరానికి పది బస్తాలు మాత్రమే పంట చేతికి అందిందని, మిగిలిన పంట నేలరాలిందని, ఆవేదనవ్యక్తం చేశాడు.... ఇప్పటికైన ప్రభుత్వం తమ గోడును అర్థం చేసుకుని పంట నష్ట పరిహారాన్ని సత్వరమే అందించాలని కొరారు.....

# స్వచ్ఛ యాదాద్రిగా తీర్చిదిద్దుతా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఎరుకల సుధ హేమేంధర్ గౌడ్, వైస్ ఛైర్మన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్,కౌన్సిలర్ బూడిద సురేందర్, కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్,సీసా విజయ కృష్ణ గౌడ్, మాలోతు సరోజ హరీష్,కోఆప్షన్ సభ్యులు. సయ్యద్ బాబా,కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, ఎండి రిజ్వానా యాకూబ్, కమీషనర్ చక్రపాణి, మేనేజర్ నరేష్, రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ బాబు,వాటర్ ఇన్చార్జులు బూడిద అంబేత్కర్,దూడల నరసింహ గౌడ్,మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది కుమార్, దిలీప్, యూసుఫ్, కరుణాకర్, రామ్ చందర్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఛలో ఇందిరా పార్క్...

**భువనగిరి, ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్దా నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని , వివిధ పార్టీలకు చెందిన నాయకులు నిరుద్యోగ ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అఖిలపక్ష సమావేశంలో చలో ఇందిరా పార్క్ పిలుపునివ్వడం జరిగింది. నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని అఖిలపక్ష నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క డిఎస్సీ కూడా ప్రకటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ పరీక్షలు అంటే ఒకవేలంపాటలాగా (అ్రాస్) మాదిరిగా మారిందని ఈవేలంపాటలో ఎవరు ఎక్కువ వేలం డబ్బులు పెడితే , వారికే కొశ్చిన్ పేపర్ లీకేజీ చేస్తున్నారని వారు మండిపడ్డారు. అందులో భాగంగానే ఈమధ్య జరిగిన గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలకు చెందిన ప్రశ్నాపత్రాలు లక్షల రూపాయలు చెల్లించిన వారికి మాత్రమే లీక్ అయ్యాయన్నారు. చివరికి 10వ తరగతి పేపర్లు కూడా లీక్ అవ్వడం చూస్తుంటే దీని వెనకాల రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఎక్కువగా ఉందని , నిరుద్యోగుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీలు , పీజీలు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 30 నుంచి 36 సంవత్సరాల వయసు వచ్చిన పెళ్లి చేసుకోవడం లేదని , ఉద్యోగం లేకపోతే ఎవరు పిల్లని ఇవ్వకపోగా , ఇస్తానన్న వారు కూడా భార్యను ఎలా పోషిస్తారని అనడంతో 95 శాతం మంది నిరుద్యోగులు పెళ్లిళ్లు చేసుకోకుండా , ఉద్యోగాల కోసం రాత్రి పగలు కష్టపడి చదువుతున్నారని నిరుద్యోగుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నిరుద్యోగుల తల్లిదండ్రులు తమకు ఉన్న పొలాన్ని తాకట్టుపెట్టి , మరి కొంతమంది తల్లులు తమ పుస్తెల తాడును తాకట్టుపెట్టి వేలాది రూపాయలు ఖర్చు చేసి వారి పిల్లలను కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. నెలలు సంవత్సరాలు కష్టపడి చదివి , కోచింగ్ తీసుకొని పరీక్షలకు హాజరైతే పరీక్ష పత్రాలు లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సి బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డి మరియు కార్యదర్శి అనిత రామచంద్రన్ లను అరెస్టు చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయవిచరణ జరిపించాలని అలాగే పేపర్ లీకేజీల వలన నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ , జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ , బీ.ఎస్.పి పార్టీ జిల్లా ఇంచార్జ్ రవి వర్ధన్ , బీ.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య , న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ , న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గడ్డం నాగరాజ్ , టీజేఎస్ పార్టీ భువనగిరి డివిజన్ అధ్యక్షులు పోలాస్ వెంకటేష్ , టీజేఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మందాల బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.